కన్సల్టేటివ్ కమిటీఫర్ ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ సభ్యుడిగా ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికీమరో అరుదైనఘనత దక్కింది. ఇప్పటికే పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ఆయన మరో కేంద్ర కమిటీలో స్థానం సంపాదించారు. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ ఛైర్మన్‌గా ఏర్పాటైన కన్సల్టేటివ్ కమిటీ ఫర్ ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ సభ్యుడిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కమిటీలో లోక్‌సభ నుంచి10 మంది ఎంపీలు,రాజ్యసభ నుంచి10 మంది ఎంపీలు ఎన్నికవగా తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీ వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డికిమాత్రమే స్థానం దక్కింది. ఈ కమిటీ విదేశాంగ విధానాలు, కార్యక్రమాలు, పథకాలపై చర్చిస్తుంది. విదేశీ వ్యవహారాల బలోపేతంలో తనవంతు పాత్ర పోషిస్తుంది. తనపై నమ్మకంతో ఇంతపెద్ద బాధ్యతను అప్పగించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తన పై చూపిన నమ్మకాన్ని తానుఎప్పటికీ నిలబెట్టుకుంటానని, ఇప్పుడు తనకు అప్పగించిన కొత్తబాధ్యతలను నెరవేర్చడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 27, అక్టోబరు -2024 4 పేజీలు

డ్రోన్లతో విస్తృతంగా దోమల నివారణ :కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య సేవలను అందిస్తున్నామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. నగరంలోని వివిధ డివిజనుల్లో పారిశుద్ధ్య కార్మికులు చేరలేని ప్రదేశాల్లో డ్రోన్ల సహాయంతో జరుగుతున్న దోమల నివారణ మందు పిచికారీ మరియు ఫాగింగ్ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇరుకు సందులు, ముళ్ళ పొదలు, మురుగునీటి ఖాళీ స్థలాలు, బురద మయమైన చిత్తడి ప్రాంతాలలో కార్మికులు చేరుకోలేరని, అందువల్ల ఆయా ప్రాంతాలు దోమల ఎదుగుదలకు ఆవాసంగా మారుతున్నాయని అలాంటి ప్రదేశాల్లో ఫాగింగ్ మరియు దోమల నివారణ మందు పిచికారీ చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మానవ రహిత డ్రోన్లను వినియోగించి దోమల నివారణా చర్యలను తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ప్రయోగాత్మకంగా సంతపేట, ఇందిరా నగర్, బివి నగర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా సేవలను విజయవంతంగా పూర్తి చేయగలిగామని, త్వరలో నగర వ్యాప్తంగా ఇదే తరహా చర్యలు చేపట్టనున్నామని కమిషనర్ తెలిపారు.

సర్వేపల్లిలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాం

పశు వైద్య శిబిరం ప్రారంభంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర-మనుబోలు: సర్వేపల్లి నియోజక వర్గంలోని అన్ని సమస్యలను పరిష్కారం చూపుతానని సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు.మనుబోలు మండల పరిధిలోని వీరంపల్లి గ్రామంలో పశు వైద్యశాలలో గోకుల్ మిషన్ కార్యక్రమం కింద అవగాహన కార్యక్రమం శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి హయాంలో పాడి పరిశ్రమను శాఖను నిర్వీర్యం చేశారని రైతులను ఆదుకోలేదని విమర్శించారు.నేడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి పరిశ్రమ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఆధ్వర్యంలో పాడి పరిశ్రమ రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించేందుక రూ.20వేల మందులను ఉచితంగా పాడి రైతులకు అందజేసి ముందుకు తీసుకుపోవడం జరుగుతోందని తెలిపారు.గోకులం మిషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీపై షెడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని, పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులను విస్మరించి ఎక్కడ ఇసుక,తెల్లరాయి, గ్రావెల్, దోచుకోవడం పైనే శ్రద్ధ చూపారంటూ మండిపడ్డారు. గతంలో ప్రతి ఇంటిలో రైతు కుటుంబంలో పాడి సంపద ఉండేదని,నేడు కనుమరుగు అవుతున్నాయని, రైతులు పాడి మీద దృష్టి పెడితే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని అవగాహన కల్పించారు. 2017-18 నాడు తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో బిందు సేద్యంలో దేశంలో మొదటి స్థానంలో, 2018-19లో రెండవ స్థానం లో ఉండిందని, కాకాణి వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో మన రాష్ట్రం ఎక్కడ వుండిందో చెప్పాలన్నారు. వ్యవసాయ

2

టిబి రహిత జిల్లాగా మారుద్దాం : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా ను టీ.బి రహిత జిల్లాగా చేయడానికి వైద్య ఆరోగ్యసిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి టీ.బి ఫోరం సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ మన దేశంలో 2025 నాటికి టీ.బి నివారించడంతో పాటు ఒక్క మరణం జరగకూడదనే విజన్‌తో ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. టీ.బి వ్యాధి గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రజలు రెండు వారాలు మించి జ్వరము,దగ్గు ఉన్నవారు తప్పని సరిగా గాళ్ళ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆశా వర్కర్లు, గ్రామీణ ప్రాంతాలలో ఎ.ఎన్.ఎం లు గాళ్ల శాంపిల్స్ తీసేటప్పుడు జాగ్రత్తగా శాంపిల్స్ తీయాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు వుండే ప్రాంతాలలో, వసతి గృహాలు, పాఠశాలలలో ఉండే వారికి టీ.బి పరీక్షలపై దృష్టి పెట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.ముందుగా జిల్లా క్షయ నివారణా అధికారి ఖాదర్ వలీ జిల్లాలో క్షయ వ్యాది నివారణకు తీసు కుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 64 శాతం బిసిజి టీకాలు వేసి మన జిల్లాముందంజలోఉన్నామన్నారు.క్షయ లక్షణాలు వున్న వారికి పరీక్షలు నిర్వహించి వైద్యంఅందిస్తున్నా

2

పంట కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి : రైతు సంఘం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:జిల్లాలోని పంట కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి రైతు సంఘం డిమాండ్ చేసింది. శనివారం నెల్లూరులోని సిపిఐ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లారైతు సంఘం అధ్యక్ష కార్య దర్శులుశానువాజ్,గంగపట్నం రమణయ్య, సిపిఐ సీనియర్ నాయకులు వి రామ రాజులు విలేకరులతో మాట్లాడారు.నారు మళ్ళకులకు వెంటనే సోమశిల నుంచి నీరును విడుదల చేయాలంటే జిల్లాలోని పంట కాలువలు అన్నిటిని కూడికలు తీయించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు.సోమశిలరిజర్వాయర్ 63 టిఎంసి, కండ్లేరు రిజర్వాయర్లో 33 టీఎంసీ నీళ్లు ఉన్నాయని అయితే నవంబర్ నెలలో నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలతో పాటు తుఫాను వచ్చే పరిస్థితులు ఉన్నందున పై నుండి వర్షాల ప్రభావంతో సోమశిలకు నీరు అధికంగా వచ్చి సోమశిల సామర్థ్యం 78 టీఎంసీలకు చేరుకునే అవకాశం ఉన్నందున నీటిని విడుదల చేసిన ఆ నీరు పంట కాలువలలోకి వెళ్లేందుకు అణువుగా లేని పరిస్థితి ఉన్నదని కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి సోమశిల ను సందర్శించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అయితే అవి కేవలం ఆదేశాలు మాత్రమే ఉన్నాయి తప్ప ఆచరణలో మాత్రం జరగలేదని వారు విమర్శించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాలు వరి సాగు చేసేందుకు రైతులు ఇప్పటికే నార్లువేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కనుక ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణం సంబంధిత పనులను వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ పనులు కాలువల మరమ్మత్తుల కోసం అక్టోబర్ 14వ తేదీ 46 కోట్లు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది అయితే ఇప్పటివరకు ఎటువంటి పనులు చేపట్టడం లేదని దీనిపైన అధికారులు తగిన పర్యవేక్షణ చేసి వెంటనే సంబంధిత నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేపట్టి పనులు ప్రారంభించినది ఆయన డిమాండ్ చేశారు. గతంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల పంట చివరి వరకు నీరు అందక రైతులు నష్టపోయిన సంగతి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే జిల్లాలోని పంట కాలువలకు మానిటరింగ్ కమిటీని జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఇరిగేషన్ ఎస్సీ, వ్యవసాయ శాఖ అధికారి సాగునీటి సంఘం అధ్యక్షులు రైతు సంఘాల నాయకులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకునే విధంగా చేయాలని జిల్లా కలెక్టర్ ను వారు కోరారు.

టిడిపి కార్యకర్తలుగా చేరి నాయకులుగా ఎదగండి - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కార్యకర్తలత్యాగాలఫలితంగానే 2024 లో టీడీపీ అధికారంలోకి వచ్చిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలియజేశారు. బుచ్చిరెడ్డి పాళెంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె జిల్లా టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తనయులు అర్జున్ రెడ్డి తరుపున ఆమె పార్టీ శాశ్వత సభ్యత్వానికి దరఖాస్తు చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన 42 సంవత్సరాల తరువాత కూడా పార్టీ సుస్థిరంగా వుందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థతే కారణమన్నారు. కార్యకర్తల సంక్షేమానికి సంబంధించి భారతదేశంలో రాజకీయ పార్టీలకు టిడిపి రోల్ మాడల్ లాంటిదన్నారు. కార్యకర్తలకు గుర్తింపు కార్డుతో పాటు ప్రమాద భీమా లాంటి సౌకర్యాలు తెలుగుదేశం పార్టి కల్పించడం చూసాకే దేశంలోని మిగతా పార్టీలు టిడిపిని ఫాలో అవుతున్నాయన్నారు. ప్రతి నాయకుడు ప్రత్యేక చొరవ తీసుకొని తెలుగుదేశం పార్టీ విధి విధానాలు ప్రజలకు వివరించి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నలుగురు ఓటర్లలో ఒకరు టీడీపీ సభ్యుడు కావాలన్నది పార్టీ విధానం కాగా కోవూరులో మాత్రం ప్రతి ముగ్గురు ఓటర్లకు ఒకరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరించేలా నాయకులు కృషి చేయాలన్నారు. తెలుగుదేశం సభ్యత్వం నమోదులో కోవూరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలని ఆమె నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలుగా చేరి నాయకులుగా ఎదగాలని పిలుపు నిచ్చారు. మంత్రి లోకేష్ రాజకీయాలలోకి ఎంట్రీ ఇచ్చాక పార్టీలో కార్యకర్తల ప్రాధాన్యత పెరిగిందన్నారు. కష్టాల్లో వున్న పార్టీ క్యాడర్ ను ఆదుకునేందుకై కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత లోకేష్ బాబు దేనన్నారు. గతంలో 2 లక్షలు వున్న ప్రమాద బీమాను 5 లక్షలకు పెంచడమే కాకుండా కార్యకర్తల పిల్లలకు చదువు, కుటుంబ సభ్యులకు వైద్యం, ఉపాధి సౌకర్యాలు కల్పించే రాజకీయ పార్టీ దేశంలో మరేదైనా వుందా అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రశ్నిం చారు. సభ్యత్వ నమోదు ద్వారా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలనుకుంటున్న చంద్రబాబు నాయుడు కి అండగా నిలవాల్సిన అవసరం ప్రతి నాయకుడు కార్యకర్త పై ఉందన్నారు.

ఈ కార్యక్ర మంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ దంపతుల రాక టిడిపికి శుభపరిణామమన్నారు. దాతృత్వం, మానవతా విలువలతో నిస్వార్ధ రాజకీయాలు చేసే విపిఆర్ దంపతులకు అండగా నిలిచి అటు నెల్లూరు పార్లమెంట్ పరిధిలోనూ యిటు కోవూరు నియోజక వర్గంలోను పార్టీని బలోపేతం దిశగా కార్యకర్తలుకృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు చెముకుల కృష్ణ చైతన్య, శేఖర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ,తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాం

(మొదటి పేజీ తరువాయి)

శాఖ మంత్రిగా కాకాని చేసింది శూన్యమని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే సర్వేపల్లి ని కాకాని భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు. రాబోవు రెండు సంవత్సరాల్లో అమరావతిని రాజధానిగా రూ.65వేల కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు.నాడు జగన్మోహన్ రెడ్డి 1,40,000 కోట్లు చెలించాల్సిన బిల్లులు పెండింగులో ఉన్నాయని,దాదాపు 10లక్షల కోట్లు అప్పు ఉందనిఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తనతో చెప్పినట్లు తెలిపారు.నాడు తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మంజూరైన దేగపూడి-బండేపల్లి కాలువ, దక్షిణ కాలువ పనులు,పొదలకురులో బారీ మినరల్ వాటర్ ప్లాంట్ మూసి వేసిన ఘనత కాకనిదంటూ విమర్శించారు. మనుబోలు మండలంలో కండలేరు ఆయకట్టు రైతులకు 2.5 టీఎంసీల కేటాయింపు ను రివర్స్ చేయించిన ఘనుడు కాకాణి అంటూ దుయ్యబట్టారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు నాగమణి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సోమయ్య, ఏడి గురువారెడ్డి, వీరంపల్లి పశు వైద్యాధికారి కార్తీక్, స్థానిక తహసిల్దార్ సుబ్బయ్య, ఎంపిడిఓ జలజాక్షి, టిడిపి నాయకులు గాలి రామకృష్ణ రెడ్డి, పొన్నూరు రామ కృష్ణయ్య, మస్తాన్ నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, రవీంద్ర రెడ్డి, వేణు రెడ్డి, పొన్నూరు అశోక్,వెందోటి భాస్కర్ రెడ్డి, రఘురామ నాయుడు, నూనె లక్ష్మయ్య,సుధీర్ రఘురామయ్య, రామకృష్ణ, సుమన్, ప్రభాకర్, రాయపాటి కిరణ్,యానాది నాయుడు, పొట్టేలు ప్రసాద్, రామకృష్ణ, శానం పూడి సురేంద్ర రెడ్డి,నిఖిల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

టీబి రహిత జిల్లాగా మారుద్దాయి : కలెక్టర్ ఆనంద

(మొదటి పేజీ తరువాయి)

మన్నారు. ప్రతి టి.బి.పేషెంట్‌కు ట్రీట్మెంట్ కాలంలో నెలకు రూ.500 అందజేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు టీ.బి పరీక్షలు చేయించాలని సూచించారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మి కులు ఎక్కువ మంది ఒకే చోట ఉండడం వల్ల టీ.బి వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అక్కడ కూడా వైద్య పరీక్షలు చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ భవాని మాట్లాడుతూ ఆశా వర్కర్లకు టిబి పరీక్షలు చేసే విధంగా శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాథ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్అమరవీరులవారోత్సవాలలో పోలీస్ల ఓపెన్ హౌస్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీస్ గ్రౌండ్ నందు నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలోదాదాపు 800 మంది స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థిని, విద్యార్థులకు, చిన్నారులతో సరదాగా ముచ్చటించి ఆయుధాలు, పరికరాల పని తీరు, పోలీసు శాఖకు సంబంధించిన పలు విషయాలపై స్వయంగా అవగాహన కల్పించిన స్నిఫర్ డాగ్ స్వీటీ, ట్రాకర్ డాగ్ రాక్సీ చేసిన స్క్వాడ్ విన్యాసాలు, గౌరవ వందనం ఆసక్తిగా తిలకించి, పలు సందేహాలను నివృత్తి చేసుకున్న విద్యార్థులు, ప్రజలు.ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసుశాఖ వారు ఉపయోగించే ఆయుధాలు, బాంబ్ డిస్పోజల్ టీం పరికరాలు, డ్రోన్లు, డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, ట్రాఫిక్ విభాగం, కమ్యూనికేషన్ ఎక్యుపిమెంట్ వాడే విధానం, విపత్తుల సమయాలలో పోలీసువారు కమ్యూనికేషన్ చేసే తీరుని విపులంగా ఎస్పీ వివరించారు.విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను వివరించి, అందరూ మంచి ప్రవర్తనతో జీవించాలని, మంచి లక్ష్యంతో ఉన్నత స్థాయికు ఎదిగి, ప్రజలకు సేవలందించాలని కోరి, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపినారు. వారోత్సవ కార్యక్రమాలు పిల్లలకి ఎంతగానో ఉపయోగపడి, భవిష్యత్తులో వారు కూడా ఎంతో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడి, ప్రజాసేవలో ముందుండి నడవడానికి ఉపయోగపడతాయి.ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం,207 వజ్ర వాహనం, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, రాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, ట్రాఫిక్ విభాగం, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, సెల్ జామర్ వాహనాల గురించి పనిచేయు విధానం గురించి విద్యార్థులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య , అడిషనల్ యస్.పి. (ఏఆర్) జి. మునిరాజ, ఎస్బి టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, డిటిసి ఏఆర్డిఎస్పిలు, లీగల్ అడ్వజర్,ఆర్ఐలు,సీఐ,ఎస్ఐ, ఇతర పోలీసు అధికారులు, ఆర్మర్, డాగ్, బీడీ టీమ్, యమ్ టీ,కమ్యూనికేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా డ్రైన్‌ల పూడికతీత పనులు - కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నామని, అందులో భాగంగా ప్రతిరోజూ ఇంటింటి చెత్త సేకరణతో పాటుగా అన్ని డ్రైను కాలువలలో పూడికతీత పనులు, మురుగు తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సూర్యతేజ తెలిపారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం స్థానిక 45 వ డివిజన్ వేదం వారి అగ్రహారం, మిలటరీ కాలనీ, కొండాయపాలెం, రంగానాయకుల పేట, బ్రహ్మానందపురం, గాంధీ గిరిజన కాలనీ, కపాడిపాలెం, సంతపేట మార్కెట్టు ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైను కాలువల పూడికతీత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలంతా బాధ్యతగా భావించి వ్యర్థాలను నిర్దేశించిన చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

నెలవారీ నేరసమీక్షాసమావేశం -ఎస్పీజి.కృష్ణకాంత్

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసుఅధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం. జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష.రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన వార్నింగ్ సిగ్నల్ లైట్లు, సూచిక బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలి. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా,అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు అని హెచ్చరించారు.లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలి. ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని విక్రయించాలని ఆదేశించారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి. ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల వద్ద తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. పారదర్శకంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై ప్రత్యేక దృష్టి సారించాలి. విజబుల్ పోలీసింగ్, విలేజ్ విజిటింగ్ చేయాలి. డ్రంక్అండ్‌డ్రైవ్, ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానంపై దృష్టి పెడితే నేరాలునియంత్రించవచ్చు. మహిళలు/చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలన్నారు. అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ అండ్‌నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు,కేసులపై సమీక్షించారు. ఈ సమావేశం లో అడిషనల్ యస్.పి. (అడ్మిన్)సౌజన్య , అడిషనల్ యస్.పి. (ఏఆర్) జి. మునిరాజ ,ఎస్ బి, టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు,డిఎస్పిలు, లీగల్ అడ్వైజర్, ఇతర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించే ప్రధాన భూమిక ఉపాధ్యాయులదే

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రేపటి ప్రపంచానికి నిపుణులైన మానవ వనరులను అందించే క్రమంలో బాలల హక్కులను పరిరక్షించే ప్రధాన భూమిక ఉపాధ్యాయులదేనని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుబి పద్మావతి పేర్కొన్నారు.శనివారం నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లా లోని ప్రభుత్వ, ప్రయివేటు, పాఠశాలలు, కళాశాలల్లో బాలల హక్కుల పరిరక్షణ అమలు జరుగుతున్న తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత డి ఇ ఒ బాలాజీరావు, ఆర్ఐఒ శ్రీనివాసులు, సమగ్ర శిక్ష ఎపిఒ ఉషారాణి లతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ వనరులను నైపుణ్యంతో కూడిన మానవ వనరులుగా తీర్చిదిద్ది రేపటి ప్రపంచానికి అందించే గురుతర భాద్యత ఉపాధ్యాయులదన్నారు.ఈ క్రమంలో బాలల హక్కులను పరిరక్షించే ప్రధాన భూమిక వారిదేనన్నారు. పిల్లలను ఒత్తిడికి గురి చేయకుండా చదువుతోపాటు క్రీడలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంపొందించే విధంగాతయారుచేయా లన్నారు. మార్కులు గాని, మరేతర విషయాల్లో పిల్లలను ఇతరులతో పోల్చకుండా కేవలం వారి వారి వ్యక్తిగత సామర్థ్యాల మేరకు రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. చిన్న వయసులోనే చదువుల ఒత్తిడికి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పిల్లలను చూస్తున్నామన్నారు. చదువుంటే కేవలం ఇంజనీరు , డాక్టరు మాత్రమే కాదని, ఇతర అనేక రంగాల్లో మంచి మంచి అవకాశాలు ఉన్నాయని స్కూల్ వయసులోనే పిల్లలకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో కంప్లైంట్ బాక్స్‌లను కేవలం అలంకారప్రాయంగా కాకుండా పిల్లలందరికి తెలిసేవిధంగా బహిరంగంగా ఉంచాలన్నారు. కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయడంపై ఉపాధ్యాయులు తప్పుగా భావించరాదని, పిల్లల సమస్యలను వెలుగులోకి తెచ్చే ఏకైక సాధనమన్నారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల ప్రభావం, మొబైల్ ప్రభావం పిల్లలుపై అధికంగా ఉందన్నారు. దాంతో బాలికలపై అత్యాచార సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మొబైల్ ప్రభావం పిల్లలపై గణనీయంగా తగ్గించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయడమే కాకుండా, ఆచరణాత్మకంగాఉండాలన్నారు. అలాగే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కలిగించాలన్నారు. పాఠశాలలోని పిల్లలందరూ మన పిల్లలే అనే భావనతో ఉండి, ఫ్రెండ్లీ టీచర్ కాన్సెప్టును అభివృద్ధి .చేయాలన్నారు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు తప్పనిసరన్నారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్స్ లో యోగాను నేర్పించడం నెల్లూరు జిల్లా నుండే శ్రీకారం చుట్టామన్నారు. ఈ సమావేశంలో డివిఈఓ మధుబాబు,డిసిఓ జయలక్ష్మి , డిసిపిఓ సురేషు, డిప్యూటీ ఈవోలు ప్రసన్న లక్ష్మి , గోపాల్ తదితరులు పాల్గొన్నారు .

మాలకొండ ఆదాయం రూ.6.25.180

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహస్వామి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు విచ్చేసి పూజలు అందుకున్నారు భక్తుల ద్వారా స్వామివారికి వివిధ రూపాలలో ఆదాయము రూ6.25.180 వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ ఆలయ డిప్యూటీ కమిషనర్ కె.వి. సాగర్ బాబు తెలియజేశారు.

శాశ్వత సభ్యత్వ దారులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గం లో తెదేపా సభ్యత్వాల సంబరం శనివారం లాంఛనంగా ఆరంభమైంది. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో మాజీ తేదేపా పట్టణ అధ్యక్షుడు, పిడికిటి వెంకటేశ్వర్లు, పొడపాటి మల్లికార్జునరావు చెరొక లక్ష రూపాయలు ఆన్లైన్ ద్వారా సభ్యత్వ రుసుం చెల్లించి, శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా వారిరువురిని ఉద్దేశించి ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ, కార్యకర్తల పార్టీ అని, కమిట్మెంట్ కలిగిన కార్యకర్తలకు తెలుగుదేశం చిరునామా అని అన్నారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలలో, అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ తెలుగుదేశం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు మాదాల మాల్యాద్రి, బెజవాడ ప్రసాద్ పొడపాటి మహేష్, రఫీ, మున్నా తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబుతో చర్చించిన మాలేపాటి బ్రదర్స్

విశాలాంధ్ర- కావలి: మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైనటువంటి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాలేపాటి బ్రదర్స్ తో సుదీర్ఘంగా చర్చించారు.పార్టీ సభ్యత్వాలను అత్యధిక సంఖ్యలో చేర్పించాలని మాలేపాటి బ్రదర్స్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యత్వానికి మాలేపాటి రవీంద్ర నాయుడు లక్ష అందించి సభ్యత్వాన్ని పొందారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మానవతా విలువలున్న ముఖ్యమంత్రి అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చంద్ర బాబు నాయుడుని కొనియాడారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో శనివారం అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేశారు. కోవూరుకు చెందిన నిక్కుదల నాగేశ్వరరావుకు 8,00,000 ఇందుకూరుపేట వాసి పనబాక శ్రీరామ్ కు 4,00,689, బుచ్చి పట్టణానికి చెందిన తిరుపతి వెంకటేశ్వర్లు కు 61,572 కొడవలూరు మండల వాసి పండ్ల ఆదిశేషయ్యకు 66,713 ఇందుకూరు పేటవాస్తవ్యురాలు ఆరిక రాజేశ్వరమ్మ 28,800 కోవూరు వాసి షేక్ ఖుర్షీద్ కు 23,920 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతుల వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. అనారోగ్య బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

సోమేశ్వరస్వామిదేవస్థానం భూముల కౌలువేలం పాటలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం సోమేశ్వర పురంలోని సోమేశ్వరస్వామిదేవస్థానం మాన్యంభూములకు ఈనెల30వ తేదీ కౌలులీజు వేలంపాటలు దేవస్థానం ఆవరణలో నిర్వహిస్తామని ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జక్కేపల్లి గూడూరు సర్వేనెంబరు16/2 లోని8.10 ఎకరాల మెట్టభూమికి 80,000, 18/2 లోని5.13 ఎకరాల మాగాణికి 50,000, 143లోని 2.05సెంట్లకు 20000, 151 లోని 38.15ఎకరాలకు 350000, 144/1లోని 4.74ఎ.క లకు 45000, సోమేశ్వరపురం 230స.నె లోని 2.50 ఎకరాలకు 25000, మరియు 104/1లోని1.71 ఎకరాలకు 15000 ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొని, 3 సంవత్సరాలపాటు లీజుహక్కు పొందవచ్చన్నారు.

కార్తీకమాసంలో ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

విశాలాంధ్ర- దగదర్తి : కార్తీకమాసం సందర్భంగా కావలి నుండి వివిధ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపనున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు శనివారం తెలిపారు. ప్రయాణికులు, భక్తులు కోరిన విధంగా శ్రీశైలం, అరుణాచలం, అలాగే పంచారామ క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామంలకు ప్రత్యేక బస్సులను నడుపుతామని అయన అన్నారు. సదరు శైవ క్షేత్రాలను సందర్శించుకోవాలనుకునే భక్తులు ఇతర వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) లేదా ట్రాఫిక్ సూపరింటెండెంట్ లను 9966009395, 9493913989 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సర్వీస్ లకు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంటుందని, కావున కావలి, పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా కార్తీకమాసంలో శైవక్షేత్రాల సందర్శించుకోవాలని డియం శ్రీనివాసులు కోరారు.

రెవిన్యూ గ్రామ సభకు ఏడు అర్జీలు

విశాలాంధ్ర -ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవం రెవెన్యూ గ్రామసభ శనివారం జరిగింది. ఈస్ గ్రామ సభలో గతంలో వైసిపి ప్రభుత్వం లో జరిగిన భూముల రీసర్వే లో అవకతవకలు జరిగాయని వాటిని పరిష్కరించాలంటూ ఏడు అర్జీలు వచ్చినట్టు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ రెవెన్యూ గ్రామ సభలను రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వంలో తమ భూములకు అవకతవకలు జరిగాయంటూ పలువురు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లడంతో ప్రభుత్వం గ్రామ సభల ద్వారా ఆ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే అను రూప్, పంచాయతీ సర్వేయర్లు సునీత, సునీల్, గ్రామ రెవిన్యూ అధికారులు నారాయణ, నాగరాజు, స్థానిక అధికార పార్టీ నాయకులు కలిగి మధుసూదన్ రెడ్డి, బొబ్బేపల్లి అంకయ్య, దాసరి సీనయ్య, మాజీ ఎంపీపీ నన్నం దీనయ్య, అలి ముత్తు, కృష్ణారెడ్డి, దాసరి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యువతతోనే టీడీపీ బలోపేతం : తిరుమల శెట్టి సతీష్ నాయుడు

విశాలాంధ్ర-ముత్తుకూరు : తెలుగుదేశం పార్టీ యువతతోనే అభివృద్ధి చెందుతుందని, పార్టీ అభివృద్ధికి ప్రతి యువకుడు నడుము బిగించాల్సి ఉందని బ్రహ్మదేవం టిడిపి యువజన నాయకుడు తిరుమల శెట్టి సతీష్ నాయుడు తెలిపారు. శనివారం సతీష్ నాయుడు పుట్టిన రోజు వేడుకలను స్థానిక పెద గూడెమ్మ ఆలయం వద్ద స్థానిక టిడిపి యువత నిర్వహించింది. ఈ సందర్భంగా సతీష్ నాయుడు మాట్లాడుతూ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమ పంచాయతీలు యువత కలిసికట్టుగా నిలబడి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళ్లడమే కాకుండా, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయడం జరిగిందన్నారు. పార్టీ భవిష్యత్తు యువత పైన ఉంటుందన్న విషయాన్ని అధిష్టానం కూడా తరచూ చెబుతూ ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒకరు గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి యువత పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదులో నూరు శాతం లక్ష్యాలను సాధించండి : బీదరవిచంద్ర

విశాలాంధ్ర-కావలి: కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నూరు శాతం లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తెలిపారు. శనివారం కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కావలి నియోజకవర్గం నిలపాలని కోరారు. ప్రభుత్వ పథకాలపై వైసిపి పార్టీ వివరిస్తున్న తీరు ఆశాస్పదంగా ఉందన్నారు. నాలుగు నెలలుగా ఉచిత ఇసుక ఇచ్చేందుకు అనేక రకాల విధానపరమైన సమస్యలను ఎదుర్కొన్నామన్నారు. మట్టి ఇసుక గ్రావెల్ మాఫియా నడిపించింది వైసీపీ పార్టీ అని అన్నారు. టిడిపి కార్యకర్తలు వ్యాపారం చేస్తూ ఉంటే జిల్లాలో ఇసుక కొత్త ఉండేదా అని వైసిపి పార్టీపై విమర్శనస్త్రాలు సంధించారు. అనంతరం కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యకర్తలకు ఒక వరము లాంటిది అని ఉన్నారు. జనవరి నుండి కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.గీత రవిచంద్ర సహకారంతో కావలి నియోజకవర్గం పారిశ్రామికంగా ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు. అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కావలి శాసనసభ్యులు కావ్యకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సామర్థ్యం పెంపుదలపై శిక్షణ

విశాలాంధ్ర -కావలి : కావలి వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సి మారుతి దేవి ఆధ్వర్యంలో కావలి డివిజన్ పరిధిలోని కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల రైతు సేవా కేంద్రం సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిబ్బందికి సామర్థ్యం పెంపుదలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి వ్యవసాయ శాఖ ఏడి చల్ల నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి దేవి మాట్లాడుతూ సి.యల్.యస్, పి.డి.ఎస్. ఎస్ యాప్‌లపై అవగాహన కల్పించారు. అదవిధంగా వరి వేరుశనగ పంటల ఉత్పాదకతను పెంచుటలో సాంకేతిక పరిజ్ఞానం అందించారు. అదేవిధంగా కెవికె శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి వేరుశనగ పంటలో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అదే విధంగా కావలి వ్యవసాయ సంచాలకులు చల్ల నాగరాజు వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ కుమారి వరిలో మొలకశాతం నిర్ధారించు పరీక్షలు, విత్తన శుద్ధి మరియు నీటి యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విఏ.ఏ లు, వియాచ్‌ఏలు, వియస్.ఏ లు పాల్గొన్నారు.

ఒట్టురు మోడల్ స్కూల్‌కు బస్సును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర -కావలి : కావలి మండలం అన్నగారి పాలెం పంచాయతీ ఒట్టురు మోడల్ స్కూలుకు బస్సును పునరుద్ధరించాలని శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు కావలి ఆర్టీసీ డిఎంవినతి పత్రాన్ని అంద జేశారు. కావలి ఆర్టీసీ ట్రాఫిక్ కంట్రోల్ అధికారి రామకృష్ణని కలిసి సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్య వరకు మరో రూట్నుండి నడపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. గత 15 రోజులుగా ఉట్టూరు మోడల్ స్కూలుకు బస్సు లేకపోవడం వల్ల విద్యార్థులు ఆటోల్లో వెళున్నారన్నారు. విద్యార్థులకు ఆటో చార్జీలు భారంగా మారాయి. సంవత్సరం బస్సు పాస్ లు ఉన్న కూడా బస్సులు లేకపోవడం వల్ల ఆటోలకు చార్జీలు చెల్లించి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. సుమారు 150 రూపాయలు ఒక రోజుకి ఇద్దరు విద్యార్థులకు ఖర్చవుతుందని,ఆ స్కూల్లో చదివే విద్యార్థులు అందరూ దాదాపు పేద విద్యార్థులే అని వారికి ఈ చార్జీలు పెను భారంగా మారాయన్నారు. అంతేకాక ఆటోల్లో కిక్కిరిసి వెళ్ళవలసి వస్తుందని,సాయంత్రానికి విద్యార్థులు దుమ్ముకొట్టుకుపోయి వస్తున్నారు. ఆటో ప్రయాణం కూడా విద్యార్థులకు అంత సురక్షితం కాదు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో తుమ్మలపెంటరోడ్డు నిర్మాణం పూర్తయి వరకు ఒట్టురు మోడల్ స్కూలుకు మరొక రూటు నుండి బస్సును నడిపి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులను కోరారు.ఆర్టీసీ అధికారులను కలిసిన వారిలో కరవది భాస్కర్, ఎస్కే. ఖాదర్ బాషా, సిహెచ్. ప్రవీణ్, టి. రవి, వి. నరసింహారావు, ఎస్.కె. నాయబ్, ఎన్. చంద్ర, ఎస్. కే. ఇజహర్, జంపాణి శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు ధరఖాస్తులు

విశాలాంధ్ర -రాపూరు : స్థానిక సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న గణితం (మాధమేటిక్స్) పోస్టుకు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి యం.ఎస్సి గణితంలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకో వాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట నాయక్ తెలిపారు.బీఈడీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబ డును.ఎంపికైన వారికి నెలకి పది వేలు పారితోషకం చెలిస్తామని ఆస క్తి కలిగిన అభ్యర్థులు మూడు రోజుల లోపు విద్యా అర్హత జెరాక్స్ కాపీలను కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్నీ వివరాలకు 8790188468 నెంబర్‌కు సంప్రదించాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ నాయక్ తెలియజేసారు.

ఎంపీడీవోని కలిసిన గోపాన్నపాలెం సర్పంచ్

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బ్రహ్మయ్యను గోపన్న పాలెం సర్పంచ్ గండు వెంగారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కేశవరంలో రెవిన్యూ గ్రామసభ

విశాలాంధ్ర - జలదంకి :జలదంకి మండలంలోని కేశవరం పంచాయతీ సచివాలయంలో రెవిన్యూ గ్రామసభ సర్పంచ్ రావి ప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగింది. రైతుల నుంచి గత ప్రభుత్వంలో జరిగిన సర్వేలో పొరపాటులను సరి చేయవలసినదిగా కోరుతూ పలు అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమాన్ని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్ఆర్ పురం కండ్రిక కు చెందిన పలువురు రైతులు తాము కుంట పోరంబోకును ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని పట్టాలు ఇప్పించాల్సిందిగాఆర్డిఓని వేడుకున్నారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పొలాలకు పట్టాలు ఇవ్వాలని కోరుకుంటూ మెజారిటీఅర్జీలు అధికారులకు అందాయి. ఈ కార్యక్రమంలో డీటీ జూలియా భాయ్, రీ సర్వే డీటీ శ్యాంసన్, మండల సర్వేయర్ శోభన్ బాబు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్, ప్రజలు,రెవిన్యూ సిబ్బందిపాల్గొన్నారు.

చల్లా యానాదులకు ఆధార్,రెషన్ మంజూరుకు వివరాలు సేకరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని నిరు పెదలైన చల్లాయానదులకు ఇప్పటి వరకు ఆధార్ కార్డు,రెషన్ కార్డులు లెక పోవడం తో వారి పిల్లలు పాఠశాలలకు పంపాలన్న,వారికి అందవలసిన సంక్షేమ పథకాలు కూడా రాక పోవడంతో,రాపూరు మండల తాహసిల్దార్,పిఎల్ నరసింహమ్, ఎంపిడిఓ దృష్టికి రాపూరుమం డల జన సేన వీర మహిళా అధ్యక్షు రాలు కస్తూరి పిర్యాదు చెయడం తో శనివారం ఎంఆర్ఓ పిఎల్ నరసిం హమ్ విలెజ్ రెవెన్యూ అధికారి సందీప్ ద్వారా వారి నివాసలవద్ద వారి వివరములు సేకరించడం జరిగింద ని.వారికి ఆధార్,రెషన్ కార్డులు విచారించి నిర్ణయం తీసుకోవడంజరు గుతుందని తాహసిల్ధార్ పిఎల్ నరసింహమ్ తెలియజేసారు.

ప్రభుత్వంపై ఇసుక నిరసన విజయవంతం - మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉచిత ఇసుక పేరుతో చేస్తున్నటువంటి మోసాలపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వ యకర్తలు, సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులు, ప్రత్యేకించి పార్టీ కార్యకర్తలు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు,పార్టీసానుభూతిపరులుప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా ప్రజల తరఫున నిలబడి ప్రభుత్వం మెడలు వంచి ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా చేసే పోరాటాలలో మీరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన రెడ్డి అన్నారు.

ఎంపీడీవోకి సన్మానం చేసిన డిజిటల్ అసిస్టెంట్లు..!

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండల పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి అధ్యక్షతన కావలి మండలంలోని అన్ని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో డిజిటల్ అసిస్టెంట్లకు మానసిక ఉల్లాసం-వ్యక్తి మనో వికాసంపై పలు అంశాలు గురించి వివరించారు. ఉద్యోగులు మానసికంగా దృఢంగా ఉంటే విధి నిర్వహణ చేయటం చాలా సులభతరంగా ఉంటుందన్నారు. క్రమశిక్షణ సమయపాలన విధి నిర్వ హణలో చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చుని సూచించారు. పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం పాటిస్తూ విధి నిర్వహణ సాగించాలని కోరారు. అదేవిధంగా గిరిజన కాలనీలో ఉన్న గిరిజనులను పలకరించి వారి సమస్యలను పరిష్కరిం చాలని సూచించారు. విధి నిర్వహణ చేసేటప్పుడు కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలని డిజిటల్ అసిస్టెంట్లకు జ్ఞానబోధ చేశారు. అనంతరం కావలి ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవిని డిజిటల్ అసిస్టెంట్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కొండమీది నగ కొండకింద దొరికిందట..!

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోసుప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైనశ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఇటీవల 3 లక్షల విలువచేసే 45 గ్రాముల స్వామి వారిబంగారు పూసలదండ మాయ మైన విషయం వెలుగులోకిరావడం తెలిసిందే అయితే కొండమీద మాయ మైన నగ కొండకిందఉన్న పూజారికిదొరికి శుక్రవారంరాత్రి దేవస్థానంసిబ్బందికి అప్పగించినట్లు తెలిసింది. ఈ విషయమై ఈఓ వివరణ ఇస్తూ స్వామివారి అలంకరణకు వినియోగించే నగలలో బంగారు పూసలదండ కానరాకపోవడంతో అందుకు బాధ్యుడైన నగలపెట్టే తాళాలుఉన్న పూజారిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అయితే శుక్రవారం పూజారిశ్రీవారినగ దొరికిందని దేవస్థానానికి అప్పగించాడన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నగ నాణ్యతను పరీక్షించి స్వామికిసమర్పిస్తామని, వెండివస్తువుల లెక్క కూడా తేల వలసి ఉందనిఆయన తెలిపాడు.

మద్యం దుకాణం వద్ద గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీ పెట్రోల్ బం కు సమీపంలోని మద్యం దుకా ణం వద్ద శనివారం పెద్దఎత్తున మహిళలు ఆందోళనచేపట్టారు. దుకాణం ప్రధానరహదారికి ఆనుకొని ఉండడంవలన తరచూ రోడ్డుప్రమాదాలుచోటు చేసుకుంటున్నాయన్నారు. దుకాణానికి సమీపంలో శివాలయం, ఐటిఐ కళాశాలఉన్నందున షాపును మరొకచోటికిమార్చుకోవాలని తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రంసమర్పించారు. ఈ విషయమై ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా ఈవిషయంతమ దృష్టికిరానప్పటికీ నూతనంగా ఏర్పాటుచేసిన అన్నిమద్యం దుకాణాలుప్రభుత్వ నిబంధనలకులోబడిఉన్నాయా? అనేఅంశాన్నిపరిశీలిస్తున్నామన్నారు. అవసరాన్నిబట్టి మార్పులు చేర్పులు చేసుకునేందుకు సూచనలుఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లేళ్లపల్లిసుధీర్ బాబు, నాటకరాని భాస్కర్,అహ్మద్‌భాషా,చల్లక్రాంతి,ఉప్పుతోళ్లరవి, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు అధికారులు సహకరించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధు లకు ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సహకరించాలని ఎంపీపీ గండవరపు సుగుణ కోరారు. శనివారం మండల పరిషత్ సాధారణ సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. సభకు ఎంపీపీ అధ్యక్షత వహించారు. సభ ప్రారంభం కాగానే వివిధ శాఖ అధికారులు ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సభ దృష్టికి తీసుకుని వచ్చారు. ఎంపీపీ ముగింపు ఉపన్యాసం చేస్తూ వైసీపీ ప్రభుత్వంలో ఎవరికి ఇబ్బంది లేకుండా అందరికీ సమానంగా సహకరించి పనులు చేయడం జరిగిందన్నారు.అయితే ప్రస్తుతం ఉన్న అధికారులు పంచా యతీ పరిధిలో స్థానిక పంచాయతీలలో జరిగే పనులకు, సమావేశా లకు సర్పంచులను, ఎంపీటీసీ సభ్యులను సమావేశాలకు పిలవాలని కోరారు. అధికార పార్టీ నాయకులు తమకు ఇష్టం వచ్చినవారికి పను లు చేసుకోవడం జరుగుతుందని, అధికారులు పనులను ఎవరికి చేసుకున్న ఆయా పనులకు సంబంధించి జరిగే సమావేశాలకు తప్పని సరిగా స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాల్సిన బాధ్యత వారికి ఉందని ఆమె గుర్తు చేశారు. అలాగే ప్రజాప్రతినిధులు కూడా వారి పరిధిలో జరిగే సమావేశాలకు హాజరై సమావేశంలో తమ ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమదృష్టికి తీసు కుని వచ్చి వాటి పరిష్కారాన్ని కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే సమస్యలను స్థానికంగా పరిష్కరించకపోతే తమ దృష్టికి తీసుకుని వస్తే అవసరమైతే ఆ సమస్యలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె సభలోని వైసిపి ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, జయలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో నాగమణి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా హోమ్‌ని సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరులోని మదర్ తెరిసా హోమ్ ను విశ్వ సాయి ఎస్ ఆర్ కె స్కూల్ విద్యా ర్థులు సందర్శించారు ఈ సందర్భంగా విద్యా ర్థులు మదర్ తెరిసా హోమ్ నిర్వాహ కులకు రెండు లక్షల రూపాయల విలువగల బియ్యము, ఇతర నిత్య వసర వస్తువులను అందజేశారు. ఈ వస్తువులు అన్నీ కూడా స్కూలు విద్యార్థులు సేకరించడం జరిగిందని విశ్వ సాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులలో చిన్నతనం నుండి సేవా దృక్పథాన్ని పెంపొందించాలా అనే లక్ష్యంతో పాఠశాల ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. డైరెక్టర్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇటువంటి సేవా భవాని పెంపొందించాలని లక్ష్యంతో తమ పాఠశాల ఈ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ కార్యక్రమంలో సహకరించిన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘురాం మాట్లాడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను అదేవిధంగా పాఠశాల ఉపాధ్యా యు లను కూడా ఆయన అభినందనలు తెలియజేసి భవిష్యత్తులో తమ పాఠశాల ఇటువంటి కార్య క్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉంటుందన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం,తిరుచ్చి పల్లకి సేవ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖపెంచల కోనక్షేత్రంలో శనివారం సందర్భంగా ఉదయం గం.4 స్వామి వారికి అభిషేకం,గం.10.30.కి శ్రీవార్లకు కళ్యాణోత్సవం అంత్యంత వైభవంగా జరిగింది. భక్తులు నేత్రానందంగా దర్శించుకున్నారు. సాయంత్రం గం.5.30.లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేద పండితుల మంత్రో చ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహిం చడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లులేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహ ణాధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షనలో నిర్వహించారు.

ఎయిడెడ్ స్కూల్స్ రీఓపెన్ చేయించండి :జనసేన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎయిడెడ్ స్కూల్స్ సెయింట్ పీటర్, సెయింట్ జో సెఫ్ వైసిపి ప్రభుత్వం ఒత్తిడితోనే మూసి వేయబడ్డాయి. దాదాపు 800 మంది నిరుపేదలకు విద్యను అందిస్తున్న స్కూల్స్‌ను రీ ఓపెన్ చేసేందుకు బిషప్ అనుమతి పత్రం ఇచ్చారు. దయ చేసివాటిని తిరిగి ప్రారంబించేట్లు చూడండి. సెయింట్ పీటర్ సెయింట్ జోసెఫ్ స్కూల్స్ మూయ వద్దని గతంలోజనసేన పార్టీ తరఫున నిరాహారదీక్ష చేయడం కూడా జరిగింది.సంత పేట,పొర్లు కట్టా కపాటి పాలెంలోని పనిచేసుకునేపేదలు ఉదయాన్నే పనులకు వెళ్తూ పిల్లల స్కూల్లో వదిలిపెడితే మధ్యాహ్న భోజనం కూడా అందించి సాయంత్రం పనులు నుంచి వచ్చేటప్పుడు వారిని తీసుకుపోవటంజరుగుతుంది. అందులో పనిచేసే సిబ్బంది కూడా పిల్లలు ఏటి వద్దున తిరిగి దుర్వసనాలకు లోనవ్వకుండా రోజూ హజరు సరి చూసుకుంటూ చదువు నేర్పించేవారు... చుట్టుపక్క పరిసరాల్లో ఉచిత విద్యను అందించే ప్రభుత్వ స్కూల్స్ ఏవి లేనందున బిషప్ అనుమతి ఇచ్చినట్లుగా ఎన్నో దశాబ్దాలుగా విద్యనందించే సెయింట్ పీటర్ సెయింట్ జోసెఫ్ స్కూల్స్‌ను రీఓపెన్ చేస్తేపేదలకు విద్యను అందించిన వారమవుతాం మీ జనసేన జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ కలెక్టర్ ఓ వినతి పత్రం ద్వారా కోరారు దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డీఈవో కిఈవిషయాన్ని తెలియజేయండి, త్వరితగతిన దగ్గర్లో ఏ ప్రభుత్వ స్కూలు లేదని మీరు తెలిపి ఉన్నారు కాబట్టిఈ స్కూల్ రీఓపెనింగ్ కి చర్యలుతీసుకుంటామనితెలిపారు.

నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం

ముఖ్యమంత్రికి పెనుబాపల కృతజ్ఞతలు

విశాలాంధ్ర- కావలి రూరల్ : రాష్ట్రంలోని అన్ని దేవస్థానంలో ఆలయ కమిటీ పాలక మండలిలో బ్రాహ్మ ణులతో పాటు నాయి బ్రాహ్మణులకు సము చిత స్థానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శుక్రవారం నెల్లూరు పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి పెనుబాపుల వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణలకు 15 మంది ఉండే విధంగా జీవో ఉండేది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఆ జీవోను రద్దుచేసి 15 మంది స్థానంలో 17 మందిగా అన్ని దేవస్థానం ఆలయ పాలకమండలి కమిటీలో స్థానం కల్పించడం పట్ల కావలి నియోజకవర్గం నాయి బ్రాహ్మ ణులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పెనుబాపల వెంకటేశ్వర్లు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు పాలక మం డలిలో 17 మంది వరకు సముచిత స్థానం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

మతిస్థిమితంలేని వ్యక్తికిరక్షణ కల్పించిన ఆదరణ కేంద్రం

విశాలాంధ్ర-బిట్రగుంట: మతిస్థిమితంలేక ఒంటిమీద బట్టలుకూడాలేకుండా బాష తెలియక రోడ్డు మీద తిరుగుతున్న 45 సంవయస్సు గల వ్యక్తికి భవాని ఎడ్యుకేషనల్ సొసైటి స్వచ్ఛందసేవాసంస్థ డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లిసింహాద్రిం రావుశనివారం రక్షన కల్పించాడు. ఈసందర్భంగా సింహాద్రిరావుమాట్లాడుతూ బిక్షాటనకు వచ్చేవారికి డబ్బులిచ్చి వారిని చెడుఅలవాట్లకు బానిసలు కానివ్వ కుండా కడుపునిండా భోజనం,బట్టలుఇచ్చి ఆదుకోవాలన్నాడు. మతిస్థిమితం లేనిఇతనికి కౌన్సిలింగ్ ఇచ్చి మంచివ్యక్తిగా తయారుచేసి అతని వివరాలు కనుక్కొని తనవారివద్దకు చేరుస్తామన్నారు.